వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

Special

మంగళవారం, అక్టోబరు 27, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD




# మున్నూరు కాపు జర్నలిస్టులు సంఘటితంగా ఉండాలి

## తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్




**సూర్యాపేట, అక్టోబర్ (వాయిస్ టుడే) 27:** మున్నూరు కాపు జర్నలిస్టులు ఐక్యంగా, సంఘటితంగా ముందుకు సాగి సామాజిక సేవతో పాటు కులాభివృద్ధి కోసం కృషి చేయాలని తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం శ్రీ సంఘాని హెూమ్ వెంచర్స్ లో ఫోరం రాష్ట్ర ముఖ్యనేతల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, సీనియర్ జర్నలిస్టులు, సామాజిక నాయకులు భారీగా హాజరయ్యారు.

### మున్నూరుకాపుల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టిసారించాలి: కొత్త లక్ష్మణ్ పటేల్

ప్రధాన అతిథిగా మాట్లాడిన కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ.. "బీసీల్లోని అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, వేల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తుంటే, మున్నూరుకాపులకు మాత్రం సరైన ఆర్థిక సహాయం అందడం లేదు. మున్నూరుకాపులే ప్రభుత్వాన్ని నడిపించే స్థాయికి ఎదగాల్సిన అవసరం ఉంది," అన్నారు.

"నేటి వరకు మున్నూరుకాపు వర్గం నుండి సీఎం స్థాయి నాయకత్వం వెలువడకపోవడం దురదృష్టకరం. మన సమాజం ఐక్యంగా ఉంటే, ఆ స్థాయికి చేరుకోవడం సాధ్యమే," అని అన్నారు.

### జర్నలిస్ట్ ఫోరం పునాదులు – బీసీ జేఏసీలో కీలక పాత్ర

ఫోరం స్థాపక నాయకుడు తూడి జనార్ధన్ పటేల్ మాట్లాడుతూ.. "2019లో చిన్న ప్రయత్నంగా ప్రారంభమైన మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం, ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా బలమైన సంస్థగా ఎదిగింది. బీసీ జేఏసీలో మేము కీలక పాత్ర పోషిస్తున్నాం," అన్నారు."రాష్ట్రవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా, మున్నూరుకాపుల జనగణన కోసం కూడా ఫోరం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది," అని పేర్కొన్నారు.

### గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్‌తో సమన్వయం

ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ కన్వీనర్ సంఘాని రజనీకాంత్ మాట్లాడుతూ.. "ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులను ఏకం చేయడం లక్ష్యంగా గ్లోబల్ అసోసి యేషన్ పని చేస్తోంది. అమెరికాలో జరిగిన గ్లోబల్ సమావేశాలకు జర్నలిస్ట్ ఫోరం అందించిన మద్దతు ప్రశంసనీయం," అన్నారు.

అలాగే ఆయన, "మున్నూరుకాపులు ప్రపంచ వ్యాప్తంగా ఒకే కుటుంబం అనే భావనతో ఐక్యంగా కృషి చేయాలి. సమాజంలో వెనుకబడిన వర్గాలకు సహాయం చేయడం మన బాధ్యత," అని పిలుపునిచ్చారు.

### అమెరికా నుండి వచ్చిన దండ్యాల విజయ్‌కుమార్‌కు ఘన సన్మానం

ఈ సమావేశంలో అమెరికా నుండి ఇండియాకు వచ్చిన గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దండ్యాల విజయ్‌కుమార్‌ను జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఫోరం నాయకులు ఆయనకు శాలువా కప్పి, స్మారక బహుమతిని అందజేశారు.




దీనికి ప్రతిగా దండ్యాల విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. "మున్నూరుకాపుల ఐక్యతే మన బలం. గ్లోబల్ స్థాయిలో సమాజాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలి," అని పేర్కొన్నారు.

### మున్నూరు కాపు పాటల సీడీ ఆవిష్కరణ

సీనియర్ జర్నలిస్ట్ గజ్జల శ్రీనివాస్ (TV9) ఆధ్వర్యంలో రూపొందించిన "మున్నూరుకాపు పాటల సీడీ" ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సీడీలో మున్నూరుకాపుల చరిత్ర, వారసత్వం, ఐక్యత సందేశాలను ప్రతిబింబించే పాటలు పొందుపరిచారు.

### కొత్త కమిటీ ఏర్పాట్లు – కొక్కు ఫణీంద్రకు బాధ్యతలు

సూర్యాపేట జిల్లా మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం నూతన కమిటీని ఈ సమావేశంలో ప్రకటించారు.

కొక్కు ఫణీంద్ర జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఫణీంద్ర మాట్లాడుతూ.. "జిల్లాలో జర్నలిస్ట్ ఫోరం కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తాను. మీడియా ద్వారా సమాజ సేవా కార్యక్రమాలను విస్తరిస్తాం," అన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఏనుగు వీరంజనేయులు, బుక్క రాంబాబు, గట్టు అశోక్ కుమార్, అవునా మల్లికార్జున్ లను ఎన్నుకున్నారు.

### సభలో ఆమోదించిన తీర్మానాలు

అక్టోబర్ 26 ఆదివారం జరిగిన ఈ సమావేశంలో క్రింది ముఖ్య తీర్మానాలు ఆమోదించబడ్డాయి

1. 2026 సంవత్సరానికి మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం డైరీ ముద్రించాలని నిర్ణయం తీసుకున్నారు.
2. 2026 జనవరి నెలలో డైరీ ఆవిష్కరణ రోజు రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు.

**పాల్గొన్న ప్రముఖులు:** ఈ సమావేశంలో ఫోరం రాష్ట్ర, జిల్లా నాయకులు బాపట్ల మురళి, ఉచికల రమేష్, జోగం తారక్, పురుషోత్తం, దేగల జనార్ధన్, ఉపేందర్, సురేందర్, చల్లా రామారావు, కుమారస్వామి, ఆవుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.





